


ఆటోలు ఆడి ఆడి కన్ని, తల్లి కడిలో వాలి చాలి తీగ్రుకునే కుర్రవానిలా రైలు బరువుగా వచ్చి ప్లాటుఫారంమీద ఆగింది. ప్రయాణికులు దిగేవాళ్లు దిగుతున్నారు; ఎక్కేవాళ్లు ఎక్కుతున్నారు. వచ్చాక రీతు ఖాళీపర్సు చూసుకుని 'అబ్బ. ఇంకా ఇరవై రోజులు గడవాలి' అని బరువుగా నిట్టూర్చే ఎన్. జి. ఓ. లాగా ఇంకెంత దూరమో, ఎంతభారమో అనుకుంటూ రైలు ముందుకు సాగిపోయింది. వచ్చిన పెళ్లి బంధువులందరూ ఎవరిదారిన వారు పోగా బిక్కు బిక్కుమనే పెళ్లి ఇల్లులాగా వుంది ఆ స్టేషను-కలకబడ ప్రయాణీకులతో.

రైలుదిగిన పానకాలు అంతసేపూ ఆ స్టేషనువంక విచిత్రంగా చూస్తూ రావిచెట్టు నీడలో నిలబడివున్నాడు. బీడి వెలిగించి గట్టిగా దమ్ములాగి, "ఇది మా పాలెమే!" అని గట్టిగా నిర్ధారణ చేసుకున్నాడు. అయినా ఎవరినైనా అడిగి రూఢిచేసుకుందామని పాములను ఎత్తుకుని పోతున్న గొల్లవాని అడిగాడు. వాడు ఎగాదిగా చూసి. "పేరు మారిపోయిందయ్యా. ఇది వకప్పు రామన్నపాలెం. ఇప్పుడు రామానగర్ అయింది" అన్నాడు.

పేకే మార్చుకున్నమాట! రామానగరా! ఎంత మారిపోయింది? ఏడు సంవత్సరాల క్రితం ఈ స్టేషను మునసబుగారి గొడ్లపాకంత వుండేది. ఇప్పుడెంత అట్టహాసంగా వున్నది? అప్పుడు స్టేషను మాస్టరు సుబ్బయ్యగారిని-ఎంత వంచాయమా! ఎక్కు కల్పించేవా కష్టతూ "ఏం పానకాలు! మీవూర్ర ఏమంటున్నాడు?" అని పలకరించేవాడు. వెంకటరాముడికి కూలివాడు ఒకడుండేవాడు. మూడు రోజులకోసారి వచ్చి తనకు 'పానకాలూ! మంచి సరుకు ఒక ముంతే దిప్పించవూ?' అంటూ ఎప్పుడూ తన వెంట పడేవాడు.

ఇలా అనుకుంటూ పానకాలు స్టేషను బయటికొచ్చాడు. వాడి చుట్టూ రిక్షావాలాలు. గుర్రబ్బండి సాయిబ్బులు—నాబండెక్కమంటే నాబండెక్కమని గొడవ. ఒకడు అకం ఇకం అని చేతిలో సంచి లాక్కుని రిక్షాలో పడేయబోతున్నాడు. పానకాలకు కడుపుతో అయోమయంగా వుంది. అసహించిన అయోమయంనుండి తేరుకుని— 'నాకు బండవద్దు, పిడ్డ చెరూ వద్దు. నడిచే పోతా'నని తన సంచి తన లాక్కునే పరికి దిచ్చివంత పడ్డాడ.

'అసలు ఈ జిల్లా ఈ బళ్ళు ఎక్కేను నాకు ఇష్టం లేదు— మూట గంకెవ కొట్టు కునేటప్పుడే. ఎప్పుడో నాన్న దగ్గర కట్టెలనుండి వచ్చి దివాణం వద్ద కుంటి చ్చేడి. అంతే గాని, ఈ బళ్ళు ఏమిటి, ఈ లాగుట ఏమిటి? ఈ దొంగనా యాల అటం ఇటం అని పంచే లాక్కు పోయా—అంత పచ్చికగా వుండను' కుంటూ బీడి ముట్టించాడు. ఇంతలో పాన

